***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,

**తేది : 21 జూలై, 2018.**

## ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు పట్ల కేంద్ర ప్రభుత్వ విద్రోహ వైఖరిని ఖండిస్తూ 23వ తేదీన నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, విభజన చట్టం హామీల అమలు విషయంలో బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం యొక్క విద్రోహం పార్లమెంటు సాక్షిగా మరోసారి బట్టబయలయ్యింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా దేశంలోని అత్యధిక ప్రతిపక్ష పార్టీలు బిజెపి ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి మొండి వైఖరిని ప్రదర్శించింది. ప్రధాని మోడీ మాట తప్పి అబద్ధాలతో దేశ ప్రజలను పక్క దారి పట్టించే ప్రయత్నం చేశారు. వారికున్న సంఖ్యాబలం రీత్యా అవిశ్వాసం వీగిపోయినప్పటికీ ప్రజాక్షేత్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. హామీల అమలులో వైఫల్యం చెందిన ఎన్డీయే ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో తెలుగుదేశం కూడా భాగస్వామే. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంలో తెలుగుదేశం తన బాధ్యత నుండి తప్పించుకోలేదు.

పార్లమెంటరీ రంగంలో అవిశ్వాసం వీగినా ప్రజాక్షేత్రంలో హెూదా, విభజన హామీల అమలుకై పోరు ఆగదు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గ వైఖరికి నిరసనగా హెూదా, విభజన హామీల అమలు కోసం జూలై 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా పిలుపునిస్తున్నాము.

| | |
|---|---|
| **(పి.మధు)** | **(కె.రామకృష్ణ)** |
| రాష్ట్ర కార్యదర్శి | రాష్ట్ర కార్యదర్శి |
| సిపిఐ(యం) | సిపిఐ |